## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క



4లో..



# DD9 వార్త

తెలుగు దినపత్రిక



## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

- అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం
- గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య



4లో..




www.dd9vartha.com | సంపుటి: 1 | సంచిక: 35 | గురువారం, సెప్టెంబర్ 11, 2025 | పేజీలు: 06 | వెల: 3/-




# ఒకే దృశ్యం

## ఆడపడుచులు అదృశ్యం



తెలుగు రాష్ట్రాల్లో ఒకే రకమైన రాజకీయ కుయుక్తులు కుతంత్రాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. వెనకా ముందుగా అక్కడా ఇక్కడా ఆసక్తికరమైన రాజకీయాలు సాక్షాత్కరిస్తున్నాయి. రాజకీయాల్లో రక్తసంబంధాలకు పెద్దగా ప్రాముఖ్యత ఉండదని పదవులే పరమావధిగా ఎత్తులు, జిత్తులు ఉంటాయనేది ఈ రెండు రాష్ట్రాల్లో నెలకొని ఉన్న పరిణామాలను పరిశీలిస్తే అర్థమవుతోంది. అధికారమే పరమావధిగా సాగుతున్న ఒక అనైతికమైన తంతు కుటుంబ సమైక్యతను సైతం దెబ్బతీస్తుంది అనడానికి తెలుగు రాష్ట్రాల్లో నెలకొని ఉన్న రాజకీయ పరిణామాలే ప్రస్ఫుటం చేస్తున్నాయి. కుటుంబ రాజకీయాల్లో మహిళల ఎదుగుదల ను నిలువరించేలా సాగిన సాగుతున్న కుట్రలు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో అన్నల వికృత పోకడలను ప్రపంచానికి తెలియజేశాయి. తమ పీఠాలకు పోటీ రాకుండా ఉండేందుకు క్రియాశీలక రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్న చెల్లెళ్లను పార్టీల నుండే తరిమేసిన అన్నల తంతు తో తెలుగు రాష్ట్రాలు ఆసక్తికరమైన రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి

- చెల్లెమ్మలకు చరమగీతం
- రాజకీయంగా ఎదగనీయని దౌర్భాగ్యం
- తోడబుట్టిన వాళ్ళ తోడేళ్ల రాజకీయం
- అధికార దాహం.. తోబుట్టువులకు అన్యాయం
- తెలుగు రాష్ట్రాల్లో అన్నల న(యా)యవంచన

,(డిడి9 వార్త). పొలిటికల్ బ్యూరో హైదరాబాద్

ఆంధ్రా తెలంగాణ రాజకీయాల్లో ఒకే దృశ్యం... పొలిటికల్ గా ప్రాధాన్య తతో కూడిన పాత్రను పోషిస్తున్న ఆడపడుచులు పార్టీల నుండి అదృశ్యం.... అన్నల అధికార దాహం ముందు చెల్లెమ్మల రాజకీయ భవిష్యత్తు సమాధి కాబడింది. ఆంధ్రప్రదేశ్ లోని వై ఎస్ ఆర్ సి పి తెలంగాణలోని బిఆర్ఎస్ పార్టీలు అన్నల చేతుల్లో రాజకీయంగా అణ గదొక్కబడిన ఆడపడుచుల ఆవేదనకు వేధికగా మారాయి.. రాజకీయంగా అన్నలతో సమానంగా ఎదుగుతూ అంతే స్థాయిలో పాపులారిటీని సంపాదించుకుంటున్న ఆంధ్ర తెలంగాణ ఆడబిడ్డలు అనూహ్యంగా అణగదొక్కబడ్డారు ఇక్కడా అక్కడా చెల్లెమ్మలను పార్టీల నుండి వ్యూహాత్మకంగా బయటకు పంపించారనే విమర్శలను అన్నలు ఎదుర్కొంటున్నారు..తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ కల్లోలంలో చిక్కి విలువి ల లాడుతుంది.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం





పదేళ్లపాటు ఏక ఛత్రాధిపత్యంగా ప్రభుత్వాన్ని నడిపిన బిఆర్ఎస్ ప్రస్తుతం కుటుంబ రాజకీయాల నేపథ్యంలో చీలిపోయింది. ఆ పార్టీలో ప్రజాదరణ క్రియాశీలక రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్న కేటీఆర్ హరీష్ రావు కవితల మధ్య నివురు కప్పిన నిప్పులా ఉన్న అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన డంతో కెసిఆర్ కుటుంబంలోని రాజకీయ వారసత్వ పోటీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.బి ఆర్ ఎస్ పార్టీలో కేసీఆర్ తర్వాత ఈ ముగ్గురు కీలకమైన నేతలే. హరీష్ రావుకు మాస్ లీడర్ గా గుర్తింపు ఉండగా కేసీఆర్ వారసత్వ రాజకీయానికి వారసునిగా కేటీఆర్ పేరు ప్రముఖంగా వినిపిస్తూ వస్తుంది. మరోవైపు తెలంగాణ ఉద్యమంలో ఒక మహిళగా కీలకమైన పాత్ర పోషించిన కవితకు సైతం హరీష్ రావు కేటీఆర్ లకు తీసుకుని విధంగానే ప్రజాదరణ ఉంది జాగృతి పేరుతో బతుకమ్మ ఉత్సవాలకు ఒక బ్రాండ్ ను తెచ్చిన వ్యక్తిగా కవిత తెలంగాణ వ్యాప్తంగా సుపరిచితమైన నాయకురాలు. వీరి ముగ్గురికి ఒకే స్థాయి ఇమేజ్ ఉండడంతో ఎవరికి వారే పార్టీలో తాము సుప్రీమ్ గా ఉండాలని ఆశిస్తూ వస్తున్నారు . ఈ క్రమంలో కేసీఆర్ కుమారుడిగా కేటీఆర్ కు ఆయన తర్వాత సీఎం అయ్యే అవకాశం ఉందని ప్రచారం ఆ దిశగా కేటీఆర్ కు ఇస్తున్న ఇంపార్టెన్స్ కవిత హరీష్ రావు అభిమానుల్లో నిరసనలకు కారణమైంది ఈ క్రమంలోని ఈ ముగ్గురు ఎవరికి వారే అవసరమున్నప్పుడల్లా తమ ప్రాధాన్యతను ప్రదర్శించే ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. నేపథ్యంలోని కవిత సైతం

▶ మిగతా 2లో

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలుముమ్మరం

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్10, (డిడి9 వార్త) :

ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా

▶ మిగతా 2లో

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి





న్యూఢిల్లీ,సెప్టెంబర్10, (డిడి9 వార్త) :

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు-

▶ మిగతా 2లో

